ChimataMusic.com

# ఝుమ్మంది నాదం.. సయ్యంది పాదం

**చిత్రం: సిరిసిరిమువ్వ (1983)**

**పాడినవారు: P సుశీల, S P బాలు**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

ఝుమ్మంది నాదం.. సయ్యంది పాదం..

తనువూగింది ఈ వేళా..

చెలరేగింది ఒక రాసలీల..

ఝుమ్మంది నాదం.. సయ్యంది పాదం..

తనువూగింది ఈ వేళా..

చెలరేగింది ఒక రాసలీల..

**చరణం 1:**

ఎదలోని సొదలా, ఎలదేటి రొదలా..

కదిలేటి నదిలా, కలల వరదలా..

ఎదలోని సొదలా, ఎలదేటి రొదలా..

కదిలేటి నదిలా, కలల వరదలా..

చలిత లలిత పద కలిత కవితలెగ

సరిగమ పలికించగా..

స్వర మధురిమ లొలికించగా..

సిరిసిరి మువ్వలు పులకించగా..

ఝుమ్మంది నాదం.. సయ్యంది పాదం..

తనువూగింది ఈ వేళా..

చెలరేగింది ఒక రాసలీల..

## చరణం 2:

నటరాజ ప్రేయసీ నటనాల ఊర్వశి..

నటియించు నీవని తెలిసీ..

నటరాజ ప్రేయసీ నటనాల ఊర్వశి..

నటియించు నీవని తెలిసీ..

ఆకాశమై పొంగె ఆవేశం..

కైలాసమే వంగె నీకోసం

ఝుమ్మంది నాదం.. సయ్యంది పాదం..

## చరణం 3:

మెరుపుంది నాలో.. అది నీ మేని విరుపు

ఉరుముంది నాలో.. అది నీ మువ్వ పిలుపు

చినుకు చినుకులో, చిందు లయలతో..

కురిసింది తొలకరి జల్లు..

విరిసింది అందాల హరివిల్లు..

ఈ వొంగులే ఏడు రంగులుగా..

ఝుమ్మంది నాదం.. సయ్యంది పాదం..

తనువూగింది ఈ వేళా..

చెలరేగింది ఒక రాసలీల..